# స్వయంగా పరిశీలించి..
# అవగాహన కల్పించి..

**- కోయిలకొండలో ఆగ్రో సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్(కోయిలకొండ) డిసెంబర్ 24,ప్రభాతవార్త:** ఎరువుల బుకింగ్ యాప్ (యూరియా) ద్వారా కొనుగోలు విధానం, పంపిణీని కోయిల్ కొండ మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. బుధవారం కోయిల్ కొండ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ విధానం గురించి డీలర్ల, రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ ను కలెక్టర్ స్వయం గా పరిశీలించి రైతులకు యాప్ వినియోగాన్ని గురించి అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ రైతు లు వారి మొబైల్ నంబర్ మార్పు చేసుకోవాలని, అనుకున్న రైతులు వారి క్లస్టర్ కి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర మార్చుకోగలరని తెలిపారు. సమావేశం లో తహశీల్దార్,ఎం.పి.డి.ఓ,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



యాప్ గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్ర బోయి




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట




మెగా రివార్డు మేళాలో పేట జిల్లా సిబ్బందికి పురస్కారాలు అందజేసిన దృశ్యం

## టెక్నాలజీతో పోలీసింగ్‌కు బలం

**మెగా రివార్డు మేళాలో పేట జిల్లా సిబ్బందికి పురస్కారాలు**

**నారాయణపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :** పోలీస్‌శాఖలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమర్థవంతంగా సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో హైదరాబాద్ లకిడికాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన మెగా రివార్డు మేళా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ టెక్నికల్ సర్వీసెస్ వివి.శ్రీనివాసరావు చేతులమీదుగా పేట జిల్లా పోలీస్ విభాగానికి చెందిన టెక్నికల్ సిబ్బందికి రివార్డులు అందజేశారు. పేటజిల్లాలో ఐటీసెల్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తూ సీసీటీఎన్ఎస్, ఆన్‌లైన్ డేటా అప్డేషన్లలో విశేష ప్రతిభ కనబరిచిన ఐటీ కోర్ టీమ్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులు, సభ్యుడు ఎం. మహేష్, అలాగే టెక్‌టీమ్ సభ్యులు నీలయ్యగౌడ్, మాగనూర్ పోలీస్ స్టేషన్ వినయ్ కుమార్, ధన్వాడ పోలీస్ స్టేషన్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ సందర్భంగా ప్రత్యేక రివార్డులు అందజేశారు. సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ వ్యవస్థలో డేటా ఖచ్చితత్వం,వేగవంతమైన అప్డేషన్, సాంకేతిక సమస్యల పరిష్కారంలో వీరు చూపిన పనితీరు అత్యంత ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ పోలీసింగ్ దిశగా పేట జిల్లా పోలీస్ విభాగం చేపడుతున్న కృషి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా వినీత్ రివార్డు పొందిన సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తూ ఇలాంటి కృషి నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, పోలీస్ శాఖ ఆధునీకరణకు మరింత ఊతమిస్తాయని పేర్కొన్నారు.

# కొడంగల్‌ను రోల్ మోడల్ చేస్తాం..

- 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్
- లగచర్లకు సైనిక్ స్కూల్ తెచ్చాం
- చెప్పులు లేని వాళ్లకు వేల కోట్ల ఆస్తులు వచ్చాయి,,
- పాలమూరుకు నీళ్లు రాలే..
- రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి జరగాలి
- మళ్లీ అధికారం మాదే.. ఇదే నా శపథం
- కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**నారాయణపేట, డిసెంబర్ 24,ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలో 25 వేల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠశాలలో అల్పాహారం,మధ్యాహ్న భోజనం పెడుతున్నాం.రాష్ట్ర మొత్తం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాగే టిఫిన్ మధ్యాహ్న భోజనం పెట్టి మంచి చదువు చెప్పిస్తాం... అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కొడంగల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైనసర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన 182మంది కొత్త సర్పంచులు అందరినీ సీఎం శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. నాణ్యమైన విద్య,వసతులు, భోజనం అందిస్తేనే చదువుపై ఆసక్తి ఉంటుంది.ఈప్రాంతం నుంచి ఉన్నత చదువులు చదివి ఐఏఎస్,ఐపీఎస్‌లు కావాలి.తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి. రాష్ట్రంలోనే లేని సైనిక్ స్కూల్‌ను లగచర్లకు తీసుకొచ్చాం.250ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ను కొడంగల్‌లో కడతాం. దేశంలో నీ ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకోవాలి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మనబిడ్డ పెత్తనం ఉండాలని జిల్లా ప్రజలు ఆశీర్వదించి నన్ను సీఎంను చేశారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు చేసుకుంటున్నా. 2014లో తెచ్చిన జీవో 69ను మంజూరు చేయిస్తే గత ప్రభుత్వం తొక్కిపెట్టింది. చివరకు ఆ ప్రాజెక్టు సాధన సమితి ఏర్పాటు చేసి గొంతెత్తి నినదించింది. ఇప్పుడు తాము ఆ ప్రాజెక్టును ప్రారంభించు కుంటుంటే కోర్టులో కేసులువేసి అడ్డుపడుతున్నారు. మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో ఎకరాకు 14లక్షలు సరిపోవడం లేదని మంత్రి శ్రీహరి వచ్చి అడిగి ఎకరాకు 18 లక్షలు ఆశిస్తున్నారని చెబితే తాను ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని క్యాబినెట్ ఆమోదం పొందింది అని సీఎం తెలిపారు. ఇప్పుడు 96 శాతం రైతులు ఒప్పుకుని భూములు ఇస్తున్నారన్నారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదు గత – మిగతా4లో..



ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి వెంకటేశ్వరరావు

## మహిళల మెడలోని చైన్ దొంగల గుట్టు రట్టు

**పక్కా ప్రణాళికతో చైన్ స్నాచింగ్**

**కేసు ఛేదించిన వనపర్తి రూరల్ పోలీసులు**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక బృందాలు**

**వివరాలు వెల్లడించిన వనపర్తి డిఎస్పి**

**వనపర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** పక్క ప్రణాళికతో పకడ్బందీగా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు చాక్యచక్కంగా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. బుధవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా పరిధిలోని అమరచింత మండలం నాగలకడుమూరు గ్రామానికి చెందిన గట్టు వెంకటేష్, బండమీది రాజేష్, కురువ రాములు, డ్యాం వెంకటేష్, వెంకటేష్ బండమీది రాజేష్ అనే వ్యక్తులు ఒక ముఠా గ్యాంగ్ గా ఏర్పడి ఈనెల 17న వనపర్తి జిల్లా కేంద్రంలో సంచరిస్తూ జిల్లా సమీపంలోని లక్ష్మీ నరసింహ కాలనీలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో ఉన్న విలువైన బంగారు చైన్‌ను బండమీది రాజేష్, కురువ రాములు అనే ఇద్దరు నిందితులు బైక్పై వచ్చి మెడలో బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయారని బాధితులు ఈ విషయంపై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఈ దొంగతనంతో పాటు గతంలో కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో – మిగతా4లో..



క్రీడాకారులను పరిచం చేసుకుంటున్న వీసీ శ్రీనివాస్

## ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పీయూ జట్టు ఎంపిక

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 24,ప్రభాతవార్త :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ మహిళల అథ్లెటిక్స్ టీంను ఎంపిక చేసినట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై శ్రీనివాసులు ఒక ప్రకటనలు తెలిపారు. పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై క్రీడలను ప్రారంభించి అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలవాలని పాలమూరు యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలను ముందుకు తీసుకుపోవాలని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించినారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ కర్ణాటక, బెంగుళూరు లో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ వెళ్తుందని తెలిపారు. టోర్నమెంట్ జనవరి 12 నుండి 16వరకు జరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్ కోచ్ సునీల్ కుమార్, ఉమెన్స్ సెలక్షన్ ఇంచార్జ్ రజిని, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ రెడ్డి, వినీత్, రెహమాన్ హరిప్రసాద్, మరియు క్రీడా సిబ్బంది మన్యం పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి బోనస్

- రూ.32కోట్లకు రూ.21కోట్లు చెల్లింపు
- మిగతావి త్వరలోనే జమ..
- పెండింగ్ సీఎంఆర్ వెంటనే పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలుపై సమీక్షలో కలెక్టర్ విజయేద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 24,ప్రభాతవార్త :** ఖరీఫ్ 2025-26 సీజన్‌లో కొనసాగుతున్న వరి కొనుగోళ్లపై సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్లు (ప్రొక్యూరింగ్ ఏజెన్సీలు)తో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి సమీక్షించారు.సమావేశం లో మిల్లుల్లో వరి అన్‌లోడింగ్ స్థితి, ఎంఎస్పీ చెల్లింపులు, ట్యాబ్ ఎంట్రీలు, పీసీఎస్‌ఏపీ నమోదు, బోనస్ చెల్లింపుల వివరాలు, రబీ 2024-25కు సంబంధించిన సీఎఆర్ డెలివరీలను సమీక్షించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే వేగవంతం చేయాలని, కొనుగోళ్ల మరియు ఆన్‌లైన్ ఎంట్రీల మధ్య ఉన్న గ్యాప్‌ను మూడు (3) రోజుల్లో తగ్గించాలని ప్రొక్యూరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. ప్రస్తుతం కొనుగోలు చివరి దశలో ఉన్నందున, ఎటువంటి ప్రతికూల ఫిర్యాదులు రాకుండా అన్ని సంబంధిత శాఖలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీఎస్‌ఏపీ పోర్టల్‌లో అవసరమైన పత్రాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గోదాముల్లో తగినంత స్థలం అందుబాటులో ఉన్నందున, పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం వరకు మొత్తం 1,21,577 మెట్రిక్ టన్నులు వరి 23,451 మంది రైతుల నుండి కొనుగోలు చేయబడింది. దీనికి సంబంధించిన మొత్తం విలువ సుమారు రూ. 290 కోట్లు కాగా, 20,288 మంది రైతులకు రూ. 251 కోట్లు ఎంఎస్పీగా చెల్లించబడింది. మిగిలిన రూ. 40 కోట్లు కూడా సమీప రోజుల్లో మిగతా రైతులకు విడుదల చేయనున్నారు. అలాగే, మొత్తం రూ. 32 కోట్ల బోనస్‌లోగా 7,971 మంది రైతులకు రూ. 21.95 కోట్లు ఇప్పటికే చెల్లించబడగా, మిగిలిన 4,068 మంది రైతులకు రూ. 10.15 కోట్లు బోనస్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

### గ్రామ గ్రామాన కేంద్ర
## ప్రభుత్వ పథకాలు వివరించాలి

**జిల్లా సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ**

**నారాయణపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మెట్రోఫంక్షన్ హాల్ మండపంలో జిల్లాసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా ఎన్నికైన 600 మందికి పైగా ప్రజాప్రతినిధులను ఆమె సన్మానించారు. అనంతరం పార్లమెంట్‌లో ఓటుచోరీపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను వాస్తవాలతో ఖండించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రసంగాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళలకు రూ.2500 చేయూత, రైతుభరోసా, పెన్షన్ల పెంపు వంటి హామీలు అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని గ్రామగ్రామాన ప్రజల కు వివరిం చాలని కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఏడాదికి రూ.6000 సాయం అందుతోందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సంస్కరించి పని దినాలను 125 రోజులకు పెంచిందని చెప్పారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులు ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గ్రామాల అభివృద్ధిని నిరక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. త్వరలో బీజేపీ ప్రజాప్రతినిధులకు వర్క్‌షాప్ నిర్వహిస్తామని, రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, పగడకుల శ్రీనివాసులు, కొండయ్య, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సత్య రఘుపాల్,డోకూరు తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, బలరాం రెడ్డి పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ



అటల్ బిహారి వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల అంశంపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల విస్తీర్ణం లక్ష్యం నిర్దేశించబడిందని చెప్పారు. కానీ సంబంధిత శాఖల అధికారులు సరైన విధంగా దృష్టి సారించకపోవడం కారణంగా లక్ష్యాలను చేరుకోలేకపోతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాల పైబడి భూమి కలిగి ఉండి బోరు సదుపాయం ఉండి, ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సదరు రైతులను గుర్తించి వారి జాబితాను ఉద్యాన శాఖకు అప్పగించాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి కన్నా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా రైతులు ఆ పంటకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న ఫ్యాక్టరీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని సదరు కంపెనీ అధికారులను కలెక్టర్ నిలాదీశారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయకపోతే రైతుల్లో సాగు చేసేందుకు భరోసా ఏ విధంగా కనిపించగలమని ప్రశ్నించారు. త్వరితగతిన ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు రబీ సీజన్లో దొడ్డు రకం ధాన్యం వేయకుండా సన్న రకం ధాన్యానికి బోనస్ సదుపాయం ఉందని తెలియజేసి సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసే విధంగా సూచనలు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి దామోదర్, విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


తెలుగు జాతీయ దినపత్రిక వార్త

**విలేకరులు కావలెను**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విలేకరులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేట సమర్పించగలరు.

**ఈ క్రింది డేట్ లైన్‌లకు అభ్యర్థులు కావలెను**

జోగులాంబ గద్వాల జిల్లా :
- గద్వాల రూరల్
- ధరూర్ మండలం
- గట్టు మండలం
- కెటి దోడ్డి
- అలంపూర్,ఉండవల్లి
- మానవపాడు
- ఎర్రవల్లి, రాజోళి

ఫోన్ నెంబరు : 9441615424, 7780633156

## నట్టల నివారణ మందులు పంపిణీ

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిబిరంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దాసర్లపల్లి, లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి గ్రామాలలో 4116 గొర్రెలు, 521 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి డా.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈనెల 31 వరకు జరుగు శిబిరానికి గొర్రెలు, మేకల పెంపకందారులు సకాలంలో మేకలు, గొర్రెలను తీసుకొచ్చి ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మాత్రలు వేయించుకొని శిబిరాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు రమేష్ రెడ్డి, బీసం గోపాల్, మొకురాల మోహన్ గౌడ్, పశు వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్, డా.వి. బుచ్చమ్మ, జెవిఓ శ్రీను,మీరాజ్ ,హాబీబ్, గోపాల మిత్రులు కొట్టే తిరుపతయ్య, అంజయ్య, శీను, ఆయా గ్రామాల గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.



లక్ష్మాపూర్‌లో గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బీసం గోపాల్

## శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాష కార్యక్రమాలు

**గద్వాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాష పూజా కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గద్వాల పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో 27.12.2025 తేదీ నుండి 14 .01.2026 వరకు ధనుర్మాస కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. పై కార్యక్రమంలో భాగంగాతేదీ: 11.01.2026 ఆదివారం నాడు ఉదయము: 7:30 నిమిషాలకు "కూడారై వెళ్ళు" 108 నూతన పాత్రలతో క్షీరన్న నివేదన కార్యక్రమం నిర్వహించబడును, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి స్వామి వారు కోరుకున్న కోరికలు తీరుతాయని ప్రసస్తి,కోరికలు అంటే సంతానం కళ్యాణం ఉద్యోగం ఇతర ఏ కోరికలైనా తీరుతాయనీ, ముఖ్యంగా సంతానానికి కళ్యాణానికి ఉద్యోగానికి ప్రసస్తి అని తెలిపారు. 14.01.2026 బుధవారము ఉదయం 10 గంటలకు శ్రీగోదారంగానాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుననీ, ఈ కార్యక్రమంలో పాల్గొనె వారు స్వామివారి అనుగ్రహంతో సంతానం కళ్యాణం కానీ వారికి ఉద్యోగం లేని వారికి సంతానం కళ్యాణం ఉద్యోగం కలుగుతాయని ఆలయ పూజారులు తెలిపారు.

## కందూరు గ్రామ అభివృద్ధికి సేవకుడిగా పనిచేస్తా

### గ్రామ సర్పంచ్ బొయ రాధా రమేష్

**అడ్డాకుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధి లోని కందూరు గ్రామ సర్పంచిగా సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ఒక సేవకుడిగా పని చేస్తానని సర్పంచ్ బొయ రాధా రమేష్ అన్నారు. గ్రామ ప్రజల పెద్దలు యువకులు మహిళలు సహకారంతో గ్రామ అభి వృద్ధికి కృషి చేస్తానని కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన కందూరు గ్రామ ప్రజలకు పెద్దలకు యువకు లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాభివందనాలు తెలుపుతున్నానని అన్నారు. నేను బోయ రాధా రమేష్ గ్రామ ప్రజలు కష్టపడి ఇష్టపడి నన్ను గెలిపించినందుకు ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ విజయం నాది కాదు మన గ్రామ ప్రజలందరిది నన్ను గెలిపించింది. గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు పదవిలో ఉన్నంతకాలం వరకు గ్రామానికి ఒక సేవకుడిగా పని చేస్తానని మీ అందరికీ దైవసాక్షి గా హామీ ఇస్తున్నానని సర్పంచ్ బోయ రాధా రమేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



గ్రామ సర్పంచ్ బొయ రాధా రమేష్

## అడ్డాకుల గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిపిఓ

**అడ్డాకుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా బుధవారం జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ డి.నిఖిల తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బందికి పలుసూచనలు చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొక్కలపల్లి దశరథ రెడ్డి, డిపిఓ డి.నిఖిల పూల బొక్కెన ఇచ్చి స్వాగతం పలికి ఆహ్వానించారు. పంచాయతీ పరిధిలోని జరుగుతున్న పారిశుధ్య పనులు అభివృద్ధి చేయాలని సిబ్బందికి పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, గంగుల విజయ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షఫీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి వేగనాథ్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొక్కలపల్లి దశరథ రెడ్డికి డిపిఓ డి. నిఖిల బొకెను అందజేస్తున్న దృశ్యం

## ఖైరతాబాద్ అసెంబ్లీ అబ్జర్వర్‌గా వినోద్‌కుమార్

### - రెండోసారి నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24,ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, టి.పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్‌గా రెండవసారి బుధవారం నియామకమయ్యారు.కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎక్కువ అనుభవం ఉన్న వ్యక్తిగా చాలాసంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తూ ఓ నిజమైన నాయకుడిగా ఆయన ఎన్నో పదవులు పొందారు.ఖైరతాబాద్ నుంచి మరోసారి కాంగ్రెస్‌పార్టీ తరఫున అబ్జర్వ్‌గా ఆయనను నియమించడంతో స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు టి.పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేసినందుకు తనకు కాంగ్రెస్‌పార్టీ రెండవసారి ఖైరతాబాద్ అబ్జర్వర్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.



వినోద్‌కుమార్

## మల్లికార్జున్ సేవలు మరువలేనివి

### డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 24,ప్రభాతవార్త :** మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్ జిల్లాకు చేసిన సేవలుమరువలేనివని డీసీసీఅధ్యక్షులు సంజీవ్‌ముదిరాజ్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం మల్లికార్జున్ వర్ధంతి నిర్వహించారు.స్థానిక పద్మావతికాలనీలోగల మల్లికార్జున్ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ మల్లికార్జున్ మెడికల్ కోర్సును అభ్యసించిన కాలంలోనే తొలిదశ తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు.ఎంపీగా తనను ఆదరించిన జిల్లాఅభివృద్ధి కోసం కేంద్రం నుంచి అనేక పథకాలు, నిధులు మంజూరు చేయించారన్నారు. కలెక్టర్ బంగ్లా సమీపంలోని ఫ్లేవర్ బ్రిడ్జి, వీరన్నపేటవద్ద టౌన్ రైల్వేస్టేషన్,దూరదర్శన్ రిలే కేంద్రం,రామన్పాడు తాగునీటి పథకం ఆయన హయాంలోనే మంజూరు అయ్యాయని గుర్తుచేశారు.ఆయన ఆశయసాధనకోసం ముందుకు సాగుదామని తెలిపారు. మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి కుమారుడు మను మాట్లాడుతూ హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద మల్లికార్జున్ విగ్రహం పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నారాయణపేట డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, సీజే బెనహర్, గోపాల్ యాదవ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, షబ్బీర్, లింగం నాయక్, అవేజ్, అజ్మత్‌అలీ, ఆంజనేయులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున్ చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న సంజీవ్ ముదిరాజ్, నాయకులు

# మక్తల్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ డిసెంబర్ 24, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం లోని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తానని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి అన్నారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్‌పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడవ వారంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి ఆత్మకూరు మండలంలో 90 సర్పంచులు విజయం సాధించిన విధంగానే మున్సిపల్ ఎన్నికల్లో కూడా 100కు 100కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులు విజయం సాధించాలని అందుకోసం ప్రతి కార్యకర్త విశ్రమించకుండా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గడచిన పది సంవత్సరాల కాలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన మక్తల్ నియోజకవర్గం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనుల్లో నడుస్తుందని అందులో భాగంగానే ఈ నెల ఒకటిన జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశాలలో ఆత్మకూరు మండలానికి దాదాపు 150కోట్ల నిధులు వెచ్చించి కృష్ణానదిపై అదనపు వంతెన నిర్మాణం మరియు ఆత్మకూరు పట్టణంలో 50 పడకల ఆసుపత్రి తో పాటుగా అమరచింత ఆత్మకూరు మున్సిపల్ నగరాలకు 15 కోట్ల చొప్పున అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిన విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. తాను పార్టీ మారుతున్నట్లుగా మక్తల్ మాజీ శాసనసభ్యులు చేసిన విమర్శలను మనము పట్టించుకోవాల్సిన అవసరం లేదని పార్టీలు మారే దుస్థితి తనకు ఎంత మాత్రం లేదని తాను ఇప్పటికీ కాంగ్రెస్ వాదిగానే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మక్తల్ నియోజకవర్గం లోని ప్రతి మున్సిపల్ కేంద్రంలో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ టికెట్లు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయంలో తిరుగుబాటు అభ్యర్థులకు తావివ్వకూడదని ఆయన మండల స్థాయి ముఖ్య నేతలకు సూచించారు.అవసరమైతే మొత్తం నియోజకవర్గానికి మరోమారు ముఖ్యమంత్రి రప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేసిన వెంటనే ప్రారంభింప చేసేందుకు చర్యలు తీసుకుంటానని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇందిర మైండ్లు మరియు సన్నబియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని జూరాల, శ్రీశైలం,నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాల క్రితమే పూర్తి చేసినప్పటికీ నేటికీ చెక్కుచెదరడం లేదని టిఆర్ఎస్ హయాంలో మాత్రం కేవలం ఒక కాళేశ్వరం మాత్రమే కట్టినప్పటికీ కూలేశ్వరం గా మారిందని పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన నాయకులకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధిని అడ్డగించేందుకు ప్రయత్నిస్తే ప్రజలు మరో మారు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశానికి ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు సింగల్ విండో మాజీ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ నాయకులు వెంకటన్న దామోదర్ నాగేష్ శ్రీనివాసులు గాలి పంపు శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



సమావేశానికి హాజరైన మండల పార్టీ ముఖ్య నాయకులు

### పేదింటి మహిళా కుటుంబాలకు

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ భరోసా

### 376 మంది మహిళలకు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల డిసెంబర్ 24, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలోని పేదింటి మహిళలకు కల్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్ పథకము భరోసా ఉంటుందని అర్హులైన అందరికీ ఈ పథకం వర్తిస్తుందని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం అలంపూర్ నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆలంపూర్ చౌరస్తా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయిజ,మానవపాడు, ఇటిక్యాల,ఆలంపూర్ మండలాలకు చెందిన 376మంది మహిళ లబ్ధిదారులకు మొత్తం 3. కోట్ల 76 లక్షల విలువగల కల్యాణలక్ష్మి ,. షాదీ ముబారక్ చెక్కులను ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈపథకం ద్వారా పేదవారి మహిళా కుటుంబాలలోని కూతుళ్ళ వివాహాలకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని. ప్రతి లబ్ధిదారులకు 1 లక్ష. 116 రూపా యల చెక్కు అందించడం జరుగుతుందని ఇందులో భాగంగా 376 మంది లబ్ధిదారులకు 3కోట్ల 76 లక్షల విలువగల చెక్కులను నా చేతులమీదుగా అందించడం సంతోషంగా ఉందని అలాగే అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి. నాయకులు పరమేశ్వర్ రెడ్డి. డీలర్ యుగంధర్ రెడ్డి. మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్..ఎస్ పార్టీ ముఖ్య నాయకులు. కొత్తగా ఎన్నికైన పలువురు సర్పంచులు. మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు. రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది మనోహర్, ఆలీ భాష, తదితరులు పాల్గొన్నారు..



మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## వైజ్ఞానిక ప్రదర్శనలో మెరిసిన ఎర్రవల్లి సరస్వతి పాఠశాల విద్యార్థులు

### రాష్ట్రస్థాయికి సరస్వతి పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ఇటిక్యాల డిసెంబర్ 24, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని' ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సరస్వతి టెక్నోపాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.జోగులాంబ గద్వాలజిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్‌నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు,డీఈఓ విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. విజేతలుగా గెలుపొం దిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అభినందిస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని మొదటి బహుమతులు మేధా శ్రీ, లోహిత, రెండవ బహుమతులు అన్సు శ్రీ, కుందన, మూడవ బహుమతులు ఎం.డి సోహెల్, నిక్షిత, నవనీత, కృష్ణ సాయి, రోహిణి, లను అభినందించి వాడితోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మహిమ శ్రీ పాఠశాల అధ్యాపకులు లోకేష్, నవీన్,సంతోషి, చందన, చైతన్య, ప్రేమ కుమారి, రంజని, వనజ, ఏనాథ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు..



బహుమతులు అందుకున్న విద్యార్థులతో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

## సైన్స్ ఫెయిర్‌లో విశిష్ట నోబుల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**గద్వాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** విశిష్ట నోబుల్ స్కూల్ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రభంజనం సృష్టించారు. ఏకంగా ఏడు బహుమతులతో విశిష్ట నోబుల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో గద్వాల మండలం సంగాల గ్రామ సమీపంలో గల విశిష్ట నోబుల్ విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో ప్రభంజనం సృష్టించి విజయకేతనం పలికారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 2223వ తేదీలలో జరిగిన జిల్లాస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శని, జిల్లాస్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలో భాగంగా నోబుల్ పాఠశాల విద్యార్థులు వారి వారి ప్రాజెక్టు నమూనాలతో అత్యద్భుత ప్రదర్శన కనబరచి అద్భుతమైన విజయాలు సాధించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికై గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా డి ఈ ఓ విజయలక్ష్మి ,గద్వాల ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్‌ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఎస్. హర్షియ, జె. యుక్తశ్రీ , కె. చిన్మయిశ్రీ, వి.టి. కృతిక,ఎం. కావ్య శ్రీ, ఎన్. శృతి ప్రథమ బహుమతి పొందారు.ఎం. ఇంద్ర తేజ్ నాయక్ ద్వితీయ బహుమతి పొందారు. ప్రతిభ గాంచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏ ఓ జయ, ఉపాధ్యాయులు అభినందించారు.



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడు

## గిరి పుత్రికకు డాక్టరేట్

### - అభినందించిన పీయూ వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24,ప్రభాతవార్త :** గత దశాబ్ద కాలంగా పాలమూరు యూనివర్సిటీలో జంతు శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఆర్ లక్ష్మి డా రాహుల్ సింగ్ పర్యవేక్షణలో " సిర్రినస్ మ్రిగాల" పై కృష్ణానది (తెలంగాణ)లో మైక్రోప్లాస్టిక్స్, భారీ లోహాల సంచితం యొక్క సాపేక్షకాలుష్యం అనే అంశంపై 5సంవత్సరాలు సుదీర్ఘ పరిశోధన లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ జలంధర్, పంజాబ్‌లో పీహెచ్డీ వైవా వోస్ దిగ్విజయంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.డాక్టర్ లక్ష్మీప్రస్తుము మహబూ బ్నగర్ జిల్లా నంచర్ల ఏల్కి చెరువు తండావాసి వీరి తల్లిదండ్రులు రామావత్ మంగ్లీ బాయ్ మాన్ సింగులు మహారాష్ట్ర పూణే లో భవన కార్మికులుగా పనిచేస్తున్న తరుణంలో లక్ష్మి అక్కడే జన్మించి ప్రాథమిక విద్యను పూణేలో పూర్తి చేసుకుని మహబూబ్నగర్‌లోని నంచర్ల హై స్కూల్ విద్యను అభ్యసించారు. అనంతరం ప్రఖ్యాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ జంతుశాస్త్రం పట్టా పొందారు బాల్యం నుండి అనేక రకాల సమస్యలు ఎదుర్కొని డాక్టరేట్ పట్టా పొందడం పట్ల పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎం శ్రీనివాస్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు అభినందించినారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ లక్ష్మి పీహెచ్డీ అభినందన సభలో మాట్లాడుతూ లక్ష్మి సామాజిక ఆర్థిక సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని డాక్టరేట్ పట్టా పొంది విద్యార్థినులకు ప్రేరణ మార్గదర్శకులు అయ్యారని మరిన్ని పరిశోధనా పత్రాలు కార్యక్రమాలు చేపట్టి పాలమూరుకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించినారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ప్రవీణ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఎస్ ఎన్.అర్జున్ కుమార్, డాక్టర్ ఎన్. వేణు డాక్టర్ ఎస్. రవికుమార్ డాక్టర్ బి.స్వాతి అభినందన సభకు హాజరైనారు ప్రస్తుతం డాక్టర్ ఆర్. లక్ష్మి మహిళా వసతి గృహము వార్డెన్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి డాక్టర్ ఎన్. కిషోర్ డాక్టర్ శ్రీమతి పి.సబిత కుటుంబ సభ్యులు ఆచార్యులు అభినందించారు.



లక్ష్మిని అభినందిస్తున్న వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేశ్‌బాబు

## వెల్టూర్ సర్పంచును సన్మానించిన వైద్య సిబ్బంది



వెల్టూర్‌లో సర్పంచు , ఉప సర్పంచును సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు సబ్ సెంటర్ పరిధిలోని వైద్య సిబ్బంది బుధవారం గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉప సర్పంచ్ మల్లయ్యను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి నవ్య, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఎఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న పెనిమిళ్ళ సర్పంచ్

**ఉప్పునుంతల, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అర్ధాంతరంగా ముగియడంతో ఎన్నికలు పూర్తయిన తర్వాత గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెనిమిళ్ళ సర్పంచు మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## గొర్రెల మేకలకు నట్టల నివారణ క్యాంపు ప్రారంభించిన సర్పంచ్



గొర్రెలకు నట్టల మందు వేస్తున్న సర్పంచ్

**మల్దకల్ డిసెంబర్ 24. ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రభాత వార్త అమరవాయి గ్రామంలో బుధవారము గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ క్యాంపును గ్రామ సర్పంచ్ తూము కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ నెల 31వ తేదీ వరకు గ్రామాలలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉష, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, రాజేందర్ యుగంధర్ రెడ్డి, రామాంజనేయులు,మధు, గోపాలమిత్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బండ్ల జ్యోతి

**మల్దకల్ డిసెంబర్ 24. ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి బుధవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆమెకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు, చక్రధర్ రెడ్డి, నరేందర్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న బండ్ల జ్యోతి

# ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల డిసెంబర్24, ప్రభాతవార్త:** బ్యాంకింగ్ లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహించుకోవ డానికి, తాము కృషి చేస్తున్న రంగాల్లో ప్రగతి సాధించేందుకు ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగా హన ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. ఫైనాన్షియల్ రంగంలో క్లైమ్ చేయని ఆస్తులను సమర్థ వంతంగా,త్వరగా పరిష్క రించడానికి ఉద్దేశించిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధ వారం గద్వాల ఐడిఓసి మీటింగ్‌హాల్లో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ళ, ఇంతకంటే ఎక్కువ సంవత్సరాలుగా వివిధ బ్యాం కుల్లో, ఇన్సూరెన్స్, తదితర కంపెనీల్లో ఖాతాదారులకు సంబంధించిన క్లైమ్ చేయబడకుండా ఉండిపోయిన డిపాజిట్లను తిరిగి పొందేందుకు, ఆయా ఖాతాలను మళ్లీ పునరుద్ధరించుకోవడానికి ఈ కార్యక్రమం సువర్ణ అవకాశంగా కలెక్టర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు లక్షకు పైగా ఖాతాలకు చెందిన రూ.16.39 కోట్ల క్లైమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయని, వీటి ని తిరిగి చెల్లిం చేందుకు ఆర్.బి.ఐ అధికారులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో సాధారణ ప్రజలతోపాటు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాతాలు



కరపత్రిక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్, బ్యాంక్ అధికారులు

కూడా ఉన్నాయంతో ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మొదట బ్యాంకుల్లో అత్యధిక డిపాజిట్లు కలిగిన వేయి మంది ఖాతాదారులను గుర్తించి వారు తమ డబ్బులను క్లైమ్ చేసుకునేలా ప్రోత్స హిం చాలన్నారు. తర్వాత మిగతా ఖాతాదారులకు అవగాహన కలిగించి తమ డిపా జిట్లను తిరిగి పొందేలా బ్యాంకింగ్ అధికారులు ప్రణాళికతో ముందు కెళ్లాల న్నారు. వినియోగంలో లేని ఖాతాల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఉద్గం పోర్టల్ సహకరిస్తుందన్నారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతుండడంతో బ్యాంకు ఖాతాలు కలిగిన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ఫోన్లకు సైబర్ నేరాలకు పాల్పడే వాళ్లు తాము బ్యాంకుల నుంచి మాట్లాడుతున్నామని వివిధ లింకులు పంపిస్తే, ఖాతాలకు సంబంధించిన వివరాలు అడుగుతూ ఓటీపీలు చెప్పాలని మోసం చేస్తుంటారని, ఈ విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ బ్యాంకు అధికారులు కూడా ఇలా అడగరని ప్రతి ఖాతాదారుడు తెలుసుకుంటే సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్త పడవచ్చు అన్నారు. ఖాతా దారులు నిర్దేశిత సమయంలోగా ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని, బ్యాంకులకు సంబంధించిన యాప్‌ద్వారానే నగదు బదిలీలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. అనవసరంగా ఎక్కువ బ్యాంకుల్లో ఖాతాలు ఉంచుకోవడం సరికాదని, అవసరంలేని ఖాతాలను క్లోజ్ చేసుకోవడం మంచిదన్నారు. ఈ సందర్భంగా ఇటీవలే క్లైమ్ చేసుకున్న పలువురు ఖాతాదారులకు ప్రొసీడింగ్ కాపీలను కలెక్టర్ అందజేశారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పై ముద్రించిన కరపత్రికలను కలెక్టర్ బ్యాంకింగ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్, యుబిఐ జోనల్ హెడ్ అరవింద్ కుమార్, డీజీఎం సత్యనారాయణ, నాబార్డ్ డిడిఎం మనోహార్ రెడ్డి, ఎల్డిఎం శ్రీనివాసరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, భీమా రంగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి



గొర్రెలకు నట్టల నివారణ టీకాలు వేస్తున్న దృశ్యం

**నవాబుపేట, డిసెంబరు 24 (ప్రభాతవార్త):** గ్రామాల్లో నిర్వహించే పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నవాబుపేట సర్పంచ్ గీతా రాణి మండల పశు వైద్య అధికారులు దివ్యభారతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పశువైద్య సిబ్బంది పశువులకునట్టల నివారణటీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచిం చారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. మంగళవారం నవాబుపేట, కొల్లూరు, చిన్నారెడ్డి పల్లెలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అధికా రులు దివ్యభారతి ఎల్ఎస్ ఏ.వినయ్ కుమార్ నవాబుపేట వార్డు సభ్యులు తదితరులు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా పెరియార్ 52వ వర్ధంతి

**మక్తల్ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక పెరియర్ చౌరస్తాలో పెరియర్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళుల ర్పించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 1879 సెప్టెంబర్ 17న తమిళ నాడులోని ఏరోడ్‌లో ధనవంతమైన బలిజ కుటుంబంలో పుట్టిన పెరియార్ చిన్నతనంలోనే తల్లి దండ్రుల ద్వారా,కాశి యాత్రలో బ్రాహ్మణుల ద్వారా ఎదురైన కుల అసమానతలకు, వివక్షతలకు కారణం వలసవాద అగ్రకుల బ్రాహ్మణిజమేనని గ్రహించాడన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనకై భారతీయ సమాజంలో శాస్త్రీయ హేతువాద దృక్పధాన్ని పెంపొందించి భారతీయ ఆధునిక సోక్రటీస్‌గా పేరుందిన పెరియర్ ఆచరణలో చార్వాకాశ్రమ స్థాపకుడు రామకృష్ణ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గుంటూరులోని మంగళగిరిలో ఏర్పాటుచేసిన నాస్తిక పాఠశాల ద్వారా, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిపే నాస్తిక మేళా ద్వారా మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, పెరియార్ సంఘం నాయ కులు అక్షయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, పెద్ద అంజప్ప, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, ఆర్టిఐ నాయకులు నారాయణ, కేఎన్‌పిఎస్ నాయకులు బండారి నర్సప్ప,విజయ్ కుమార్,ఉప్పర్‌పల్లి, ఉజ్జల్లి, ముడుమల్ అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు బాలకృష్ణయ్య, ఓబ్లేస్, తిమ్మప్ప, రాకేష్ ఉజ్జల్లి,టీచర్ నాగేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ కోశాధికారి త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులు అంజయ్య కోశాధికారి పుడమి ఫౌండేషన్ నాయకులు రవికుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జుట్ల అంజప్ప,పోర్ల నరసింహులు, పోర్ల నరేందర్, ముగ్ధంపూర్ మాజీ సర్పంచ్ మోహన్, కర్రె మంజప్పా, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక నాయకులు, సభ్యులు బ్యాగరి శ్రీహరి, తల్వార్ నరేష్, కర్రెమ్ రమేష్, జగ్గలి రాజు, అశోక్ ఫోటోగ్రాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖజానా కోసం రైతులను ఆగం చేస్తారా

### ఇసుక పర్మిషన్ రద్దు చేయాలని చిట్యాల గ్రామస్తుల డిమాండ్



ఇసుక పర్మిషన్ రద్దు చేయాలని అడ్డుకుంటున్న రైతులు

**మాగనూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఖజానా కోసం రైతులకు సాగునీరు అందించే ఇసుకను తరలించి రైతులను ఆగం చేస్తారా అని చిట్యాల గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగనూర్ మండలం మందిపల్లి పరిధిలో గల వాగులో టిఎస్ఎండిసి పర్మిషన్‌తో ఇసుకను తరలించేందుకు చేస్తున్న రోడ్డు పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. రైతులు మాట్లాడు తూ మాగనూర్ పెద్దవాగుపై గజరం దొడ్డి, మండిపల్లి, చిట్యాల గ్రామాల రైతులు వాగు అందించే సాగునీరుతో పంటలు పండుతున్నట్లు తెలిపారు. ఇక్కడ ఇసుక తరలిస్తే ఈ ప్రాంతమంతా ఎడారిగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులు ఇసుకను తరలించేందుకు ఇచ్చిన పర్మిషన్ వెంటనే రద్దు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉచిత కోచింగ్

**గద్వాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గద్వాల లోని టి.జి.బి.సి స్టడీ సర్కిల్ నందు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు టి.జి.బి.సి స్టడీ సర్కిల్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తేదీ 2026 జనవరి 11వరకు పొడిగించినట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యతో పాటు స్కాలర్ షిప్ పొందేందుకు ఐఈఎల్‌టిఎస్ శిక్షణ, ఇంగ్లీష్ లో మంచి ప్రావీణ్యం పొందుటకు డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న బిసి నిరుద్యోగ యువతి,యువకులు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 9985434941, 08546293022 సంప్రదించాలని కోరారు.

## రఘువీర్ యాదవ్‌కు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా పదోన్నతి

**నారాయణ పేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న రఘువీర్ యాదవ్‌కు పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు. అదే సమయంలో కుర్మన్నగౌడ్, నందు నామాజీలను కేంద్ర ప్రభుత్వసహాయ న్యాయవాదులుగా నియమించారు. ఈ సందర్భంగా రఘువీర్ యాదవ్ మాట్లా డుతూ తనకు పదోన్నతి కల్పించి కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడంలో కీలక పాత్ర పోషిం చిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావుకి, పార్లమెంట్ సభ్యురాలుడీకే అరుణమ్మకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ రతంగ్ పాండురెడ్డి, బి కొండయ్యకి జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ కి మరియు ఇతర రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కేంద్ర ప్రభు త్వానికి న్యాయపరమైన సేవలను మరింత బాధ్యతతో, నిబద్ధతతో నిర్వహిస్తామని రఘువీర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ నియామకాలు నారాయణపేట జిల్లాకు గర్వకారణమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.



రఘువీర్ యాదవ్, నందు నామాజీ, కుర్మన్నగౌడ్ (ఫైల్)

## గొర్రెలకు ఉచిత నట్టల మందు పంపిణీ

**గండీడ్ డిసెంబర్24, ప్రభాత వార్త;** గండీడ్ మండలం బల్సురు గొండ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీనీ గ్రామ సర్పంచ్ ఖాజా మైనో ద్దీన్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీ నీ గొర్రెల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ అధికారి మహమ్మద్ సమీర్,మావజీ ఉపసర్పంచ్ రామచంద్రారెడ్డి,గొర్రెల యజమానులు గోటికే వెంకట య్య, గోటికే నరసయ్య, దొబ్బలి హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల నట్టల మందు పంపిణీ చేస్తున్న దృశ్యం

## జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలు

**మక్తల్ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల నర్వ విద్యార్థినులు టీ. అవంతి ఫిజికల్ డైరెక్టర్, కె. సంగీత, ఎం. రేవతి, ఎల్. మౌనిక, సి. శ్రీవర్షిని, కె.హారిక, ఎం. చామంతి, టి. తేజశ్రీ పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి 8 మంది విద్యార్థినులు, రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టి.అవంతి తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాలికలకు ఈనెల 24న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి మెడల్స్,సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాలికలు ఈనెల 26 నుండి 29 వరకు వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరుగు క్రీడల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ టి.అవంతి తెలిపారు. అలాగే ఈ నెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో జరిగిన జూనియర్ రింగ్‌బాల్ పోటీలలో పాఠశాల బాలికలు కె.అంజలి, పి.ప్రణిత, వై.దివ్యశ్రీ, జి. ఐశ్వర్య పాల్గొన్న వారికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మెడల్స్ ,సర్టిఫికెట్స్ అందజేసి అభినందించినట్లు పిడి టి. అవంతి తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషిచేసిన పాఠశాల పిడి టి.అవంతి ని పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ఇంగ్లీష్ లెక్చరర్ ఝాన్సీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అభినందించారు.



షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## రాష్ట్రానికే మోడల్‌గా పేట వ్యవసాయ మార్కెట్

● ఏఎంసి చైర్మన్ రాంపురం శివారెడ్డి

**నారాయణ పేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్‌నారాయణ పేట జిల్లా వ్యవసాయ అభివృద్ధిలో భాగం గా అభివృద్ధిలో భాగంగా రూ. 2.44 కోట్లతో కవర్ షెడ్ నిర్మాణం, రూ.96 లక్షలతో 47 దుకాణాల మరమ్మతులు పేట వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి పనులు చేపట్టామని చైర్మన్ రాంపురం శివా రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ఆశీస్సు లతో,ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి, టీపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి సహకారంతో మార్కెట్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకునేలా రూ.2.44 కోట్లతో కవర్ షెడ్ నిర్మాణం, అలాగే రూ.96 లక్షలతో 47 దుకా ణాల మరమ్మతుల పనులకు నేడు శంకుస్థాపన చేశారు. రబీ సీజన్ పంటలు మార్కెట్‌కు చేరుకునేలోపే ఈ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాప్రత్యేక చర్యలు తీసుకో వాలని సూచించారు.భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతులు కల్పిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, వైస్ చైర్మన్ కోనంగెరి హన్మంతు, మాజీ చైర్మన్లు ఆర్టీవో సుధాకర్, నాగరాజు, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మాజీ కౌన్సిలర్లు రమేష్, వినోద్, మారుతి, భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు వెంకోభ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి, పేట మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన దృశ్యం

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై అవగాహన

**వనపర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పీఎంఈజిపి పథకం ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని జ్యోతి తెలిపారు. ఎంట్రపరెన్యూర్ డెవలప్మెంట్ సెంటర్‌వనపర్తి, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఐకెపి నాగాపూర్, రేవల్లి మండలంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్కీంపై అవగాహన కల్పిం చారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కల్పి స్తున్న పీఎం ఈజిపి స్కీం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ పథకానికి ఏ విధంగా దర ఖాస్తు చేసుకోవాలి అలాగే ఎంత శాతం సబ్సిడీ వస్తుంది ఏఏ రంగాల వారు దీనికి అర్హులు అనే అంశాలపై వివరించారు.అలాగే పీఎం ఈజీపి దరఖాస్తు సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా పరిశ్రమల శాఖ కార్యా లయంలో సంప్రదిస్తే వారి సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా ప్రయత్నిస్తారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ నూర్, ఐపిఓ నాగేష్, ఇడిసి మేనేజర్ శ్రీకాంత్, ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.





పీఎం ఈజీబీపి పై అవగాహన కల్పిస్తున్న పరిశ్రమల శాఖ అధికారిని జ్యోతి

## అమరచింతలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను తరలిస్తే అడ్డుకుంటాం!

● డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. రాఘవేంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. రాఘవేంద్ర

**అమరచింత డిసెంబర్ 24, ప్రభాతవార్త:** అమరచింత మం డల కేంద్రంలోని శాంతి భద్రతల పరిరక్షణకై ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్లు తరలిస్తే అడ్డుకుంటామని వనపర్తి జిల్లా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాఘవేంద్ర హెచ్చరించారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరచింత మండల కేంద్రం నూతనంగా ఏర్పాటు నుంచి పోలీస్ స్టేషన్ అద్య భవనంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు అమరచింత లో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన టెలిఫోన్ కేంద్ర కార్యాలయం లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. అలాగే అధికారులు అమరచింతలో ఉన్న పోలీస్ స్టేషన్ ని తరలించడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లను తరలిస్తే అమరచింతలో శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని ఆయన అన్నారు. వెంటనే అధికారులు పోలీస్ స్టేషన్ తరలింపును గ్రహించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బాలకృష్ణ, ఫయాజ్, జాంగిర్, ఫారుక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**వడ్డేపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** శాంతినగర్‌లోని సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చడం జరిగింది. చిన్నారులు వివిధ వేషధారణంతో చాలా అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ మమత ,ప్రిన్సిపాల్ ఎన్.రవి, ఉపాధ్యాయ సిబ్బంది సుశీల,శిరీష, భానుమతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామనికి చెంధిన ఈడిగి జగదంబ (64) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పసులది లింగా రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5000 ల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ నారాయణ రెడ్డి, అల్వాల శ్రీశైలం, సర్పంచ్ లింగం, డిప్యూటీ సర్పంచ్ మధు,అవ రాములు, మాజీ సర్పంచ్ శ్రీశైలం,దండు రంగయ్య,బాలస్వామి, పిపళ్ల శ్రీశైలం గౌడ్, రామకృష్ణ, శేఖర్‌గౌడ్, యెడ్ల బాలస్వామి, అల్వాల సాయిలు, నాగరాజ్, అల్లె తిరుపతయ్య, సేవకుల మల్లయ్య, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 తో..

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**మక్తల్ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మంతన్ గోడు గ్రామానికి చెందిన కళ్యాణ్ అనే వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి, అదే గ్రామానికి చెందిన అతని మిత్రుడు కతల్ అనే వ్యక్తి ఇంట్లో తండ్రి, అక్కతో గొడవ పడి సూసైడ్ చేసు కుంటాను అని చెప్పి సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం అందించారు. ఈ సమాచారంతో మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు డయల్ 100 పీసీ అరుణ్ వెంటనే తక్షణ చర్యలు చేపట్టారు. కతల్ అనే వ్యక్తి లొకేషన్‌ను ఐటీ సెల్ వారి సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రేస్ చేయగా,పాతర్చేడు గ్రామ శివారులో చెట్టు కింద ఉన్నట్లు గుర్తించి అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని సురక్షితంగా అదుపులోకి తీసుకొని, అతని కుటుంబ సభ్యులైన అక్కకు అప్పగించారు.ఈ సందర్భంగా కతల్ అక్క పోలీసుల సత్వర స్పందనకు, మానవత్వంతో వ్యవహరించి నందుకు కృతజ్ఞ తలు తెలిపారు.డయల్ 100కు వచ్చిన సమాచారంపై వేగంగా స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన మక్తల్ పోలీసుల చర్యలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు.




కతల్‌ను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

## ఆర్థిక సాయం అందించిన మల్లేపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

**రాజాపూర్, డిసెంబరు24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలో మల్లెపల్లి గ్రామానికి చెందిన ఈడిగి జగదంబ అనారోగ్యంతో మర ణించారు.మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలు, అంత్య క్రియల ఖర్చులకు రూ.10,700లు అందించడం జరిగింది. కార్య క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కటిక శ్రీనివాసులు, కావలి భాస్కర్, కావలి రాజేష్,ఎడ్ల శంకరయ్య ,పి.రఘు నాయక్, మంజునాయక్, వడ్డే రాజు మెకానిక్, రాసమల్ల మహేష్, రాస మల్లరమేష్,బ్యాగరి శ్రీనివా సులు, కుమ్మరి శ్రీకాంత్, పి శ్రీకాంత్‌గౌడ్, శేఖర్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్‌ను చుట్టిన పిచ్చి మొక్కలు

**దేవరకద్ర, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రం లోని మెయిన్ రోడ్డు పక్కన ట్రాన్స్ఫార్మర్ ప్రమాద కరంగా ఉంది. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు దట్టంగా అలుము కున్నాయి. ట్రాన్స్ ఫార్మర్ ఎక్కడుందో కనిపించడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ ఆఫ్ చేయడానికి కూడా వీలు లేదు. అక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరు గుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నెల కిందట ఏఈ గారికి చెప్పినా పట్టించుకోవడం లేదు. విద్యుత్ ఏఈ వారా నికి ఒక సారి కౌకుంట్ల మండలానికి వస్తున్నారు పోతున్నారు కానీ, ట్రాన్స్ ఫార్మర్ వైపు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.



ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి ముక్కలు అలుముకున్న దృశ్యం

**కంప చెట్లను తొలగించాలి: నీలి ఆంజనేయులు, కాలనీ వాసులు**

ట్రాన్స్‌ఫార్మర్‌కు అక్కడక్కడ ముళ్ళకంప చెట్లు పెరిగి విద్యుత్ తీగలకు అంతరాయం కలుగుతుంది. వారం కిందట రాత్రిపూట పిచ్చి మొక్కల తీగలు అల్లుకొని విద్యుత్ ప్రసారాలకు ఆటంకం ఏర్పడుతుంది. ముందు గాలులు,వర్షాల వల్ల చెట్ల నుంచి ఇళ్లకు కూడా విద్యుత్ సరఫరాపై ప్రభావం చూపుతుంది. దీనిపై విద్యుత్ అధికారులు స్పందించి, కంపచెట్లను తొలగించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



